7. భాసురమైనట్టి - యేసయ్య రాకను - ఈ సూర్యుఁడు జూడలేఁడు తన వి - కాసము జీఁకటౌను వి - కాసము జీఁకటౌను - నీ కా సుగతిఁ జూపువాఁడు ॥కోలాహలముగ॥

- మిక్కిలి నమూయేలు

## 228

## క్రీస్తు యొక్క రెండవ రాకడ - అవిశ్వాసుల భయము

రా - ముఖారి (చాయ: హృదయమనెడు) తా - ఆది

నాఁడు వచ్చినట్లు గాదు - నేఁడు వచ్చుట = తేరి - చూడరాదు క్రీస్తు నింకఁ - జొత్తు మెచ్చుట ॥నాఁడు॥

1. మొదట గొఱ్ఱెపిల్ల రీతి - నొదిగి వచ్చెఁగా = యిపుడు - కొదమ సింహమయ్యె మనకు - గుండె దిగులుగా ॥నాఁడు॥

2. దాసునివలె దొల్లిఁ - జూచినాముగా = యిపుడు - దోసము లెంచి దండింప - దొరయైనాఁడుగా ॥నాఁడు॥

3. ఏ తట్టు బోయిన మనకు - నెదురు వచ్చెఁగా = పిడుగు - రీతి వాని యుగ్రమైన - దృష్టి హెచ్చెఁగా ॥నాఁడు॥

4. కొండ వండ లందు డాగి - యుండలేముగా = వాని - యండనుండి మండు నగ్ని - యదిగో వచ్చెఁగా ॥నాఁడు॥

5. దిక్కుగా నున్నట్లు నితర - దేవతలను నమ్మి = వట్టి - పుక్కిటి పురాణములకుఁ బోయి చెడితిమి ॥నాఁడు॥

6. వీధుల బోధించు వారి - వినక పోతిమి = యిపుడు - బాధఁ బొంది నరకాగ్నిలోఁ బడఁబాలైతిమి ॥నాఁడు॥

- పురుషోత్తము చౌధరి



## 229 క్రీస్తు మహిమతో వచ్చుట

రా - ఘంటా తా - అట

మహిమతో మన యేసు - ఇహమునకు వేంచేయున్ = సహోదరులారా మన మా - మహిమలో వెలుఁగుదుము ॥మహిమతో॥

1. మోములు వంచి యేసు - నామము నుతియించు = పామరులమైన మనలఁ - బ్రేమతోఁ గప్పినాఁడే ॥మహిమతో॥

2. పాత్రులమా మనము - శత్రులమే కాదా = మిత్రులన్ జేసిన వి - చిత్రము తెలియలేము ॥మహిమతో॥

3. శిరముల పైని జీవ - కిరీటములతోను = బరమ దేవుని వరములు - మురి యుచు మరువలేము ॥వచుహిమతో॥

4. వీణెలతో మనము - నాణెమైన పాట = ఋణము చెల్లింపలేమని - యణఁ గి మణఁగి పాడుదుము ॥మహిమతో॥

- గొల్లపల్లి నతానియేలు

## 230 అంత్య దినము

రా - వంతువరాళి తా - ఆది

అయ్యో యిది యెంత దుఃఖము - ప్రభు తీర్పువేళ - నయ్యో యిది యెంత దుఃఖము = చయ్యన యెహోవా సింహా - సనము చుట్టు వహ్ని మండు - నయ్యెడ విశ్వాసులకు దు - రాత్మల కగు నిత్య ఖేద ॥మయ్యో॥

1. తల్లి పిల్లలు గూడుదు రచటఁ - దండ్రి తాత లచటఁ గలియుదు రెల్ల కాల మటుల నుండ - కెడబడి మరి యెపుడు చూడ ॥రయ్యో॥

2. అన్నదమ్ములచటఁ - గూడుదురు రక్క సెలియలందుఁ గలియుదు = రెన్నఁ డు మరి చూడ రాని - యెడఁగల స్థలములకుఁ బోదు ॥రయ్యో॥

3. భార్యాభర్తలు గూడుదురు రచట - బంధు మిత్రులు కలియుదురు రందుఁ = కార్య భేదమువలన సర్వ - కాలము మరి కూడఁజాల ॥రయ్యో॥